# వలిగొండ పోలీస్ స్టేషన్లో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ అకస్మిక తనిఖీ





**వలిగొండ మే 29 (వార్త వేకువ) :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పెట్రోలింగ్, ప్రజా ఫిర్యాదులపై సిబ్బందికి కీలక ఆదేశాలు. శాంతిభద్రతలను కాపాడటం, ప్రజలకు రక్షణగా నిలవడమే మా ప్రథమ ప్రాధాన్యత. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) ఈరోజు వలిగొండ పోలీస్ స్టేషను అకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పనితీరు, సిబ్బంది క్రమశిక్షణ, మరియు అత్యవసర సమయాల్లో స్పందించే విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. స్టేషన్లోని రిసెప్షన్ కౌంటర్, కౌంటర్, క్రైమ్ క్రైమ్ విభాగం, మరియు జనరల్ డైరీ ( జీడి) నిర్వహణను ఎస్పీ

**నిశితంగా పరిశీలించారు.**

పోలీస్ స్టేషన్కు చెందిన పెట్రోల్ కార్లు మరియు బ్లూ కోల్ట్స్ (బిసి) వాహనాల స్థితిగతులను, వాటి సంసిద్ధతను ఎస్పీ స్వయంగా తనిఖీ చేశారు. వాహనాల్లోని సైరన్లు, కమ్యూనికేషన్ సెట్లు, మరియు జీపీఎస్ వ్యవస్థల పనితీరును అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. దర్యాప్తును వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా చార్జ్ షీట్లు దాఖలు చేయాలని దర్యాప్తు అధికారులను ఆదేశించారు. నేరాలు జరగడానికి ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో బ్లూ కోల్ట్స్ మరియు పెట్రోల్ వాహనాలు నిరంతరం గస్తీ కాయాలి. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచేలా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలి. స్టేషన్కు వచ్చే బాధితులకు తక్షణమే సహాయం అందించాలి. అర్హత గల ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ (ఎఫ్ ఐ ఆర్) నమోదు చేయడంలో ఎలాంటి జాప్యం జరగకూడదు. శాంతిభద్రతల పరిరక్షణలో లేదా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు.

# కృష్ణారెడ్డి నగర్లో పాముల బెడద నివారణకు చర్యలు

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కాలనీవాసుల వినతి





**కాప్రా, మే 29 (వార్త వేకువ) :**చర్లపల్లి డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డి నగర్ కాలనీ ప్రజలు ఎన్ఎఫ్సీ గ్రౌండ్కు ఆనుకుని ఉన్న కంపౌండ్ వాల్ పక్కన అధికంగా పెరిగిన చెట్ల కారణంగా పాముల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈ సమస్యను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఎఫ్సీ శాఖ అధికారులను కలిసి కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యను వివరించగా, అధికారులు సానుకూలంగా స్పందించి కంపౌండ్ వాల్కు ఆనుకుని ఉన్న చెట్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, కాలనీ ప్రెసిడెంట్ వెంకటేష్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, ట్రెజరర్ శంకర్ నాయక్, అఖిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక ఉద్యమ నేత వీవీఎస్ మూర్తి కన్నుమూత

### ఏఎస్ రావు నగర్ నివాసంలో గుండెపోటుతో తుదిశ్వాస




**కాప్రా, మే 29 (వార్త వేకువ) :**ఏఐటీయూసీ సీనియర్ నాయకులు, ప్రముఖ కార్మిక ఉద్యమకారుడు వీవీఎస్ మూర్తి (83) గురువారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు. కాప్రా ఏ ఎస్ రావు నగర్ పరిధిలోని సాకేత్ ప్రణామ్ నివాసంలో రాత్రి 10 గంటల సమయంలో ఆయన తుదిశ్వాస విడిచారు.ఆయన మృతి కార్మిక ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్. బోస్ పేర్కొన్నారు. వీవీఎస్ మూర్తి బీఎస్ఎన్ఎల్ లో 35 సంవత్సరాలు సేవలందించి అసిస్టెంట్ మేనేజర్గా 2002లో పదవీ విరమణ పొందారు. ఉద్యోగ జీవితంలోనే కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ సర్కిల్ కార్యదర్శిగా, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ టెలికాం ఎంప్లాయిస్ యూనియన్ ఆంధ్ర సర్కిల్ కార్యదర్శిగా, బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ పెన్షనర్స్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శిగా సేవలందించారు.అదేవిధంగా ఏఐటీయూసీ ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా, “కార్మిక బాట” మాసపత్రిక సంపాదకుడిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. విశాలాంధ్ర, మన తెలంగాణ, ప్రజాపక్షం వంటి పత్రికల్లో కార్మిక వర్గ సమస్యలపై అనేక వ్యాసాలు రచించారు.వారి మృతి వార్త తెలిసిన వెంటనే ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ, జాతీయ నాయకురాలు బి.వి. విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు ఉజ్జిని రత్నాకర్ రావు, ప్రేమ పావని, కార్యదర్శి ఎన్. కరుణకుమారి తదితరులు మూర్తి పార్థివ దేహానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు.శుక్రవారం సాయంత్రం కుటుంబ సభ్యులు, బంధువులు, కార్మిక నాయకుల సమక్షంలో మూర్తి పార్థివ దేహాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి అందజేశారు. సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# హిల్ట్ పాలసీని సద్వినియోగం చేసుకోండి

### : టీఎస్ఐఐసి ఈడి పవన్ కుమార్

### చర్లపల్లిలో పారిశ్రామికవేత్తలకు అవగాహన సమావేశం



**కాప్రా, మే 29 (వార్త వేకువ) :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హిల్ట్ పాలసీని పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని టీఎస్ఐఐసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడి) పవన్ కుమార్ సూచించారు. శుక్రవారం చర్లపల్లి పారిశ్రామికవాడలోని సీఐఏ ఆడిటోరియంలో పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని హిల్ట్ పాలసీపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హిల్ట్ పాలసీ దరఖాస్తు విధానం, అమలు ప్రక్రియ, పారిశ్రామిక అవసరాలకు కలిగే ప్రయోజనాలపై ఆయన వివరించారు. హిల్ట్ పాలసీని బలవంతంగా అమలు



చేయడం లేదని, ఆసక్తి ఉన్న పారిశ్రామికవేత్తలు స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పారిశ్రామికవాడల్లో కేటాయించిన స్థలాలను 10 శాతం రుసుము చెల్లించి ఇతర అవసరాలకు వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని పరిశ్రమల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. పరిశ్రమల విస్తరణకు హిల్ట్ పాలసీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఐఐసి జీడిమెట్ల జోనల్ మేనేజర్ మధు, చర్లపల్లి ఐలా కమిషనర్ ప్రభాకర్, తెలంగాణ పారిశ్రామికవేత్తల సమైక్య అధ్యక్షుడు కొండవీటి సుధీర్ రెడ్డి, చర్లపల్లి ఐలా చైర్మన్ గోవిందరెడ్డి, సీఐఏ అధ్యక్షుడు డి. శ్రీనివాసరెడ్డి, ఐలా వైస్ చైర్మన్ తాటి శ్రీనివాస్, మాజీ చైర్మన్లు జక్కా రోషి రెడ్డి, మనోహర్ రాజు తదితరులతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# గౌరెల్లి వద్ద నిలిచిన జాతీయ రహదారి930P పనులు

### పరిహారం కోసం ఎదురుచూస్తున్న బాధితులు
### అధికారులు స్పందించి పనులను వేగవంతం చేయాలని రైతుల విజ్ఞప్తి



**గౌరెల్లి మే 29 (వార్త వేకువ (ప్రతినిధి) :** జాతీయ రహదారి 930P నిర్మాణ పనుల్లో భాగంగా గౌరెల్లి సమీపంలో పనులు మందగించడంపై స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ రోడ్డు విస్తరణ మరియు నిర్మాణ పనుల కోసం భూములు కోల్పోయిన రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం అందకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు అడుగులు వేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో భూసేకరణ మరియు పరిహారం పంపిణీ ప్రక్రియలో జరుగుతున్న ఆలస్యం పనుల పురోగతికి అడ్డంకిగా మారింది.

### కొంతమందికే అందిన పరిహారం.. మిగిలిన వారి పరిస్థితి ఏమిటి?

చీఏ 930P రహదారి అభివృద్ధి కోసం గౌరెల్లి పరిసర ప్రాంతాల్లోని అనేకమంది రైతులు తమ విలువైన సాగుభూములను, ఇళ్లను కోల్పోయారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీల ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియను ప్రారంభించింది. అయితే, ఇప్పటివరకు కొంతమంది రైతులకు మాత్రమే పరిహారం అందింది. ఇంకా చాలా మంది రైతులకు అందవలసిన బకాయిలు నిలిచిపోయాయి.“భూములు కోల్పోయి ఉపాధి కరువైన తరుణంలో, రావాల్సిన పరిహారం కూడా సకాలంలో అందకపోతే ఎలా బతకాలి?” అని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి స్థాయిలో పరిహారం అందే వరకు పనులను ముందుకు సాగనివ్వబోమని కొందరు రైతులు స్పష్టం చేస్తుండటంతో ఇక్కడ పనులు నెమ్మదించాయి.

ప్రాజెక్టు ముఖ్యాంశాలు:
రహదారి: జాతీయ రహదారి 930P
ప్రాంతం: గౌరెల్లి మరియు పరిసర గ్రామాలు
సమస్య: భూసేకరణ పరిహారం పంపిణీలో ఆలస్యం, మందగించిన పనులు.

### అధికారులు తక్షణమే స్పందించాలి

ఈ ప్రాంతంలో జాతీయ రహదారి పనులు వేగవంతం కావాలంటే, అధికారులు తక్షణమే స్పందించి ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భూమి కోల్పోయిన ప్రతి రైతుకూ అందాల్సిన పరిహారాన్ని ఎటువంటి సాంకేతిక, పరిపాలనాపరమైన ఇబ్బందులు లేకుండా వెంటనే విడుదల చేయాలని బాధితులు కోరుతున్నారు.అధికార యంత్రాంగం మరియు కాంట్రాక్ట్ సంస్థలు సమన్వయంతో వ్యవహరించి, రైతులతో మాట్లాడి సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించాలి. అటు రైతులకు న్యాయం చేస్తూనే, ఇటు జాతీయ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజా రవాణాకు ఇబ్బంది కలగకుండా చూడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కుషాయిగూడలో హిందూ సమ్మేళనం గోడపత్రిక ఆవిష్కరణ

### జూన్ 5న భారీ స్థాయిలో సమ్మేళనం నిర్వహణకు ఏర్పాట్లు



**కాప్రా, మే 29 (వార్త వేకువ)** : : కుషాయిగూడ బస్తీ వేదికగా జూన్ 5న నిర్వహించనున్న హిందూ సమ్మేళనం ప్రచార కార్యక్రమాలు వేగవంతమయ్యాయి. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ఆవరణలో సమ్మేళనం గోడపత్రికను ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి హిందూ సమ్మేళన బస్తీ సమితి అధ్యక్షులు దాచా శ్రీనివాస్ గుప్తా, పులి నరేందర్ గౌడ్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హిందూ సమాజ ఐక్యత, భారతీయ సంస్కృతి పరిరక్షణ, ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడమే సమ్మేళనం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. జూన్ 5న సాయంత్రం 5.45 గంటలకు కుషాయిగూడ బస్టాప్ సమీపంలోని శ్రీ కార్యసిద్ధి హనుమాన్ ఆలయం వద్ద హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ బంధువులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ డా. గరికపాటి నరసింహారావు హాజరవుతారని, ఆర్ఎస్ఎస్ మల్కాజిగిరి జిల్లా గోసేవ ప్రముఖ్ బాలమురళీ కృష్ణ, విశ్వ హిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డా. సునీతా రెడ్డి వక్తలుగా పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.సమ్మేళనం విజయవంతం కోసం విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వెంకటాచలం, చెల్లా ప్రభాకర్, జనార్ధన్, భరత్, బాలకృష్ణ, పులి వినోద్, సుధాకర్, ధనుంజయ్, ఎం. పద్మ, ఎం. శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే కార్యక్రమంతో దోమల నివారణపై అవగాహన

### సాయిబాబా నగర్లో కాప్రా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

### నీరు నిల్వ ఉంచితే డెంగ్యూ, మలేరియా వ్యాధుల ముప్పు పెరుగుతుందని హెచ్చరిక




**కాప్రా , మే 29 (వార్త వేకువ) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కాప్రా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో సాయిబాబా నగర్ కాలనీలో ఎంటమాలజీ విభాగం సిబ్బంది దోమల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లలో పూల కుండీలు, కూలర్లు, ఫ్రిజ్ ట్రేలు, ఇతర నీరు నిల్వ ఉండే పాత్రలను వారానికి ఒకసారి ఖాళీ చేసి శుభ్రం చేయాలని సూచించారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమల ఆరువాలు అభివృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, చికున్గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.“ఫ్రైడే డ్రైడే” కార్యక్రమం ద్వారా ప్రతి శుక్రవారం ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి, ఎంటమాలజీ ఏఈ రమేష్, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, ఎంటమాలజీ సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ అత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని మాస్ లైన్ నిరసన.

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ నాయకులు పాశశీ అప్పారావు.




**కొనిజర్ల మే 29 (వార్త వేకువ) :** కొనిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో ప్రధాన రహదారిపై పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కమిటీ పిలుపులో భాగంగా రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ నాయకులు ఆశ అప్పారావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారులకు ఇచ్చిన 11 సంవత్సరాల నుండి పేద ప్రజల మీద మధ్యతరగతి ప్రజల మీద పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకులు రైల్వే ఛార్జీలు విమాన చార్జీలు ఆరోగ్యానికి సంబంధించిన మందులు వ్యవసాయానికి సంబంధించిన ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ వంటి ధరలు పెంచి పేదల మధ్య తరగతి వర్గాల మీద వారాలు మోపటం నరేంద్ర మోడీ మూర్ఖమైన పరిపాలనకు నిదర్శనం అని అన్నారు. స్వదేశీయ విదేశీ బహుళ జాతి కంపెనీల ప్రయోజనాల కోసం లాభాల కోసం బిజెపి ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. ప్రజలను గాలికి వదిలేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేక విధానాల మీద ఉద్యమిస్తుంటే తమ వాదాన్ని అల్లర్లకు రెచ్చగొట్టి ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన ఎప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకులు తగ్గించాలని లేనియెడల ప్రజా ఆగ్రహానికి పుట్టుక పోతారని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు గుగులోత్ శివ రామకృష్ణ గండికోట బాబు గోగుల వెంకన్న ఎత్తర రమేష్ రవి శంకర్ శీను వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రహీం అకాల మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

### ఎండి జహంగీర్- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి

**చౌటుప్పల్,మే29 (వార్త వేకువ) :** చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ వార్డు సహాయ కార్యదర్శి,ఆవాజ్ కమిటీ మండల అధ్యక్షులు ఎండి రహీం అకాల మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రహీం మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.ఆయన అకాల మృతి పట్ల కుటుంబానికి సానుభూతి సంతాపం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్,దుర్గ కాశీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ కే ఇమాంపాశ,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి



గంగాదేవి సైదులు,మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా అవాజ్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్టీవో పాషా,సిపిఎం నాయకులు బండారు నరసింహ,దండా అరుణ్ కుమార్,గుణమోని ఐలయ్య,భావండ్లపల్లి స్వామి,బొడ్డు అంజిరెడ్డి,కందగట్ల ఆనంద్,యాట బాలరాజు,ఎండి ఇబ్రూ,నరేష్,బలరాం రెడ్డి,నెల్లికంటి నరసింహ,గుణమోని రాములు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులఫోరం ప్రతినిధుల సమావేశాన్ని జయప్రదం చెయ్యండి జోగు అంజన్న

**వలిగొండ మే 29 (వార్త వేకువ) :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కే కే కమిటీ సభ్యులతో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని గత కొన్ని సంవత్సరాల నుండి ఉద్యమకారులను గుర్తించడానికి వారి సమస్యలను మరియు వారి త్యాగాలను తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వం ఉద్యమంలో నష్టపోయినటువంటి ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఈ నెల 31 వ తారీకు ఆదివారం రోజు హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఉద్యమకారుల యొక్క సూచనలు, సలహాలు వారి యొక్క ఉద్యమకారుల అభిప్రాయాలు తెలుసుకోవడం కోసం ఈ యొక్క కమిటీ ఏర్పాటుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నారు. కావున ఈ యొక్క సమావేశానికి ఉమ్మడి పది జిల్లాల అధ్యక్షులు మండల అధ్యక్షులు,జిల్లా నాయకులు, ఉద్యమ నాయకులు, ఉద్యమ కళాకారులు సదస్సును విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గంధ మల్ల బాలయ్య కార్యదర్శి కదిరేని స్వామి యాదాద్రి భువనగిరి జిల్లా సాంస్కృతిక శాఖ కన్వీనర్ మల్లం వెంకటేశం సీనియర్ ఉద్యమకారులు కొండూరు సత్తయ్య, బత్తిని రవి, ఎక్కల దేవి శ్రీనివాస్ మండల మహిళ



# సైన్స్ లో ప్రతిభను చాటుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగంపల్లి విద్యార్థులు



**లింగంపల్లి మే 29 (వార్త వేకువ) :** అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ లో భాగంగా విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో మే 25 నుండి మే 29 వరకు జరుగుతున్న హ్యాక్ టు ధ ఫ్యూచర్ సైన్స్ కార్నివల్ కి రాష్ట్ర స్థాయికి జి.ప.ఉ.పాఠశాల లింగంపల్లి విద్యార్థులు సెలెక్ట్ అవ్వడం జరిగింది. అందులో పాల్గొనడానికి ఉపాధ్యాయులు పి.శ్రీకాంత్ గారు మరియు విద్యార్థులు దివ్య, భూమిక, శోభన, కీర్తన, హిశాంత్ వెళ్లి తమ ప్రాజెక్ట్ ను ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.శైలజ గారు, తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ అవ్వడం చాలా సంతోషంగా ఉంది అని గత సంవత్సరం జాతీయ స్థాయికి వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు.

# మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

**ఎమ్మెల్యే డాక్టర్ బి.వి.జయనాగేశ్వర రెడ్డి**



**ఎమ్మిగనూరు :** ఎమ్మిగనూరులో ఇటీవల నిర్వహించిన మహానాడు కార్యక్రమం విజయవంతం కావడం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తరలివచ్చిన పార్టీ మద్దతుదారులు, కార్యకర్తలు, నాయకులు మరియు మహిళల అంకితభావాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మహానాడు నిర్వహణలో అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని ఆయన కొనియాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ పూర్తి సిద్ధంగా ఉందని, గ్రామ మరియు వార్డు స్థాయిల్లో కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేసి క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని జయనాగేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. అలాగే, శాంతిభద్రతల పరిరక్షణ, భద్రత ఏర్పాట్లు మరియు ట్రాఫిక్ నియంత్రణలో సమర్థవంతంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందికి, జిల్లా యంత్రాంగానికి మరియు సమన్వయం వహించిన ప్రభుత్వ అధికారులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మహానాడులో చర్చించిన తీర్మానాలు గురించి ప్రస్తావిస్తూ, రాబోయే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించాలని పార్టీ నిర్ణయించిందని జయనాగేశ్వర రెడ్డి వెల్లడించారు. మహిళలను కేవలం పథకాల లబ్ధిదారులుగానే కాకుండా, రాజకీయాల్లో క్రియాశీలక నిర్ణయాధికారులుగా మార్చడమే తమ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు, మహిళా సాధికారతపై కీలక చర్చలు జరిగాయని, మహిళల సంక్షేమం, రక్షణ మరియు ఆర్థిక అభివృద్ధికి తమ పార్టీ కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. మహానాడు విజయవంతం కావడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి మరియు సంక్షేమం కోసం మరింత పట్టుదలతో పనిచేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# రైతులకు నష్టపరిహారం అందించాలి : సిపిఐ

**యువతకు 75% ఉద్యోగ అవకాశాలు కల్పించాలి**

**ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**

**ఓర్వకల్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఓర్వకల్ మండలంలో జిల్లా కలెక్టర్ సిరి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రమేష్ సహాయ కార్యదర్శి సుధాకర్ గార్లు మాట్లాడుతూ ఓర్వకల్ మండలంలో ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులకు ఇంతవరకు చాలా మంది రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదు తక్షణమే వారికి నష్టపరిహారం ఇవ్వాలని అదేవిధంగా ఓర్వకల్ మండలంలో స్థానికంగా ఉన్నటువంటి నిరుద్యోగ యువతకు 75% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని భూములు కోల్పోయిన రైతులకు కనమడకల కేతవరం గుట్టపాడు కొంతలపాడు రైతుల భూములు ఆన్లైన్లో ఉండి అడంగల్ ఆర్వార్ మరియు భూమి మీద ఉన్న కూడా ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదు. తక్షణమే వారికి నష్ట పరిహారం ఇవ్వాలని అదేవిధంగా భూమి కోల్పోయిన రైతులకు పునర్వాసం కల్పించాలి. ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. ఓర్వకల్లు మండలంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి. స్థానికంగా ఉన్నటీ ఎమ్మార్వో ఆఫీస్ నుంచి మోడల్ స్కూల్ వరకు సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలి. అదేవిధంగా గుట్టపాడు గ్రామంలో గతంలో ఒకటిన్నర సెంటు స్థలాన్ని ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించడం జరిగింది. లబ్ధిదారులు తక్షణమే ఆ స్థలంలో ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఈదురు కొంతలపాడు సిపిఐ లీడర్ చంద్ర తదితరులు పాల్గొనడం జరిగింది.



# కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోని డీఈఓ ను సస్పెండ్ చేయాలి



**ఎమ్మిగనూరు :** నవోదయ విద్యాలయ సీట్లల లో అక్రమాలకు చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాజా భాషా సస్పెండ్ చేసి విధుల నుండి తొలగించాలి. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నవోదయ విద్యాలయ సీట్లను దూరం చేస్తున్న ఎమ్మిగనూరు పట్టణంలోని విక్టరీ నవోదయ కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయినటువంటి కాజా భాషా వత్తాసు పలుకుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో మరియు డిప్యూటీ డీఈఓ ల ను సస్పెండ్ చేయాలని బిసి, ఎస్సీ, ఎస్టి ,మైనార్టీ విద్యార్థి సమాఖ్య, యు ఎస్ ఎఫ్ ఐ,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా శేఖర్ నాయుడు, ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద బడుగు, బలహీన, వర్గాల ప్రతిభావంతులైన విద్యార్థులకు నవోదయ విద్యాలయ సమితిలో చదువుతోపాటు వసతిని కల్పించి వారికి విద్యను అందిస్తుందని , దానిని ఆసరాగా చేసుకున్నటువంటి ఎమ్మిగనూరు పట్టణంలోని విక్టరీ నవోదయ కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయినటువంటి కాజా భాషా దాదాపు 30 సంవత్సరాల నుండి కోచింగ్ సెంటర్ పేరుతో అక్రమ దందా వ్యాపారం చేస్తూ ,ప్రభుత్వ పాఠశాలలో ఉండాల్సిన పిల్లలను తన కోచింగ్ సెంటర్లో విద్యార్థులను చేర్చుకొని ఉమ్మడి కర్నూలు జిల్లాలోని గ్రామీణ ప్రైవేట్ పాఠశాలలో ఆ విద్యార్థులకు బోగస్ రికార్డ్ షీట్లను తెప్పిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని విద్యార్థి సంఘాలుగా కాజా భాషా చేస్తున్నటువంటి అక్రమాలన్నీ సాక్షాదారలతో సహా జిల్లా విద్యాశాఖ అధికారి విన్నవించుకున్నప్పటికీ, జిల్లా విద్యాశాఖ అధికారి చూసి చూడనట్లు వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఉపాధ్యాయుడు కాజా భాష వత్తాసు పలుకుతూ ఎంక్వయిరీల పేరుతో కాలయాపన చేస్తూ అక్రమ వ్యాపారం చేసుకుంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడిని వెనకేసుకు రావడం వెనుక ఆంతర్యం ఏమిటో చెప్పాలని , ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ,సీసీఎస్, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించాడని సస్పెండ్ చేయాలి అని ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడి పై చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అని నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎటువంటి ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయరాదని విద్య హక్కు చట్టం సెక్షన్ 28 ను ఉల్లంఘించిన ఉపాధ్యాయుడు పైన చర్యలు తీసుకోకుండా, కాలయాపన చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులను డీఈవోలను కూడా సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో చలో విజయవాడ విద్యా భవన్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కిట్టు, చిట్టి, సన్నీ, నవరాజ్, డానియల్, ప్రసాద్ ,సునీల్ ,ప్రభుదాస్ ,చిన్న, సునీల్ ,సందీప్ ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు కాదు... మరో మహా నాటకం!

**ప్రజల సమస్యలపై మౌనం... స్వప్రచారమే లక్ష్యం**

**యువతకు, మహిళలకు, రైతులకు ఇచ్చిన హామీల ఎక్కడ**

**డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ**

**కర్నూల్ :** టీడీపీ నిర్వహించిన మహానాడు కార్యక్రమం రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కార వేదికగా కాకుండా, పూర్తిగా రాజకీయ ప్రచార వేదికగా మారిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు, మహిళలు, యువత అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఈ సమయంలో ప్రజల బాధలపై చర్చించకుండా, మహానాడును స్వప్రచార కార్యక్రమంగా మార్చడం దురదృష్టకరమన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ఇప్పుడు మళ్లీ కొత్త హామీల పేరుతో ప్రజలను మోసం చేయాలని ప్రయత్నించడం టీడీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని



అన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు ఆశలు చూపించిన ప్రభుత్వం, సూపర్ ఫెయిల్ అయ్యి ఇప్పటివరకు వాటి అమలుపై స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హమన్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన హామీలు నెరవేర్చకుండా, మహానాడులో మళ్లీ మాటల మాయాజాలం ప్రదర్శించడం ప్రజలను అవమానపరచడమేనన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు, మహిళల భద్రత, విద్యా మరియు వైద్య రంగాల సమస్యలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, వాటిపై మహానాడులో ఎలాంటి చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. టీడీపీ మహానాడు ప్రజా సమస్యల పరిష్కార సభ కాకుండా, రాజకీయ డ్రామా, ప్రచార ఆర్భాటం, చప్పట్లు కొట్టించే కార్యక్రమంగా మాత్రమే మిగిలిపోయిందని విమర్శించారు. ప్రజలు ఇప్పుడు మాటలను కాదు, చేతలను నమ్మే పరిస్థితిలో ఉన్నారని, హామీలతో మోసం చేసే రాజకీయాలకు త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని క్రాంతి నాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ని బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వశీ భాష మొదలగు వారు పాల్గొన్నారు.

# హంద్రీనీవా తూముకు భూమిపూజ

**వెల్దుర్తి రైతులకు వరం.. 800--1000 ఎకరాలకు సాగునీరు**

**ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండి పచ్చని పంటలతో ప్రాంతం అభివృద్ధి చెందాలి: ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్**







**వెల్దుర్తి :** వెల్దుర్తి మండల రైతుల సాగునీటి కల సాకారం దిశగా మరో కీలక అడుగు పడింది. హంద్రీనీవా కాల్వకు తూము ఏర్పాటు పనులకు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ శుక్రవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ తూము నిర్మాణంతో మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూరనుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం, సాగునీటి అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తోందని చెప్పారు. హంద్రీనీవా కాల్వకు తూము ఏర్పాటు చేయడం ద్వారా నీటిని నేరుగా వ్యవసాయ భూములకు మళ్లించి రైతులు సంవత్సరానికి మూడు పంటలు పండించుకునే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. ఈ తూము ద్వారా నార్లాపురం, బొమ్మిరెడ్డిపల్లి, అల్లుగుండు, వెంకటాపురం గ్రామాల పరిధిలోని సుమారు 800 నుంచి 1000 ఎకరాల భూమికి సాగునీరు అందుతుందని తెలిపారు. నీటి లభ్యత పెరగడం వల్ల భూగర్భ జలాలు వృద్ధి చెంది బోర్లలో కూడా నీటి మట్టాలు మెరుగుపడతాయని చెప్పారు. దీంతో పంటల దిగుబడులు పెరగడంతో పాటు రైతుల ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. వ్యవసాయ భూములు పచ్చని పంటలతో కళకళలాడాలని, రైతులు పంటలు పండించే రైతులుగానే గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. హంద్రీనీవా తూము పూర్తయిన తర్వాత నీటి కొరత తగ్గి పంటల విస్తీర్ణం పెరుగుతుందని, పశుసంవర్ధక రంగానికీ కొత్త ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయం బలోపేతమైతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని తెలిపారు. కె.ఈ కృష్ణమూర్తి కల సాకారం మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి ఈ ప్రాంతాన్ని సాగునీటితో సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో ఎన్నో ఏళ్లుగా కృషి చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రాయలసీమ రైతులకు నీరు అందించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలన్న ఆయన సంకల్పాన్ని నేటి ప్రభుత్వం కార్యరూపంలోకి తీసుకొస్తోందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ అభివృద్ధి ఫలాలను గ్రామీణ ప్రాంతాలకు చేరవేస్తున్నామని చెప్పారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు దూరంగా ఉండాలి. రాయలసీమలో ఒకప్పుడు ఫ్యాక్షన్ కారణంగా అనేక కుటుంబాలు నష్టపోయాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్షన్ భూతానికి కుటుంబాలను బలిచేయకుండా వ్యవసాయం, విద్య, ఉపాధి, అభివృద్ధి వైపు ప్రజలు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రాంత అభివృద్ధి కోసం ప్రజలు ఫ్యాక్షన్ రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించే పార్టీలు, వ్యక్తులకు దూరంగా ఉండి తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా, సమాజంలో మంచి స్థానాల్లో చూడాలనే లక్ష్యంతో ప్రతి కుటుంబం ముందుకు సాగాలని అన్నారు. రైతులు ఆయుధాల కంటే నాగళ్లు పట్టి పంటలు పండించే పరిస్థితులు రావాలని, రాయలసీమ పచ్చని పంటలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బరాయుడు, సింగిల్ విండో చైర్మన్ రమాకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, సుధాకర్ గౌడ్, చెర్లకొత్తూరు పుల్లయ్య, ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓర్వకల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ. పాలిటెక్నిక్. డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి



**ఓర్వకల్లు :** మండల కేంద్రంలో పరిశ్రమలు వస్తున్నప్పటికీ నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక వలస బాట పడుతున్నారుఅని అన్నారు అనంతరం మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేసినటువంటి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఈ కార్యక్రమంలో ఈరోజు పాణ్యంఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న లు మాట్లాడుతూ ఓర్వకల్లు మండల కేంద్రంలో పరిశ్రమలు ఎన్ని వస్తున్నా ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు పొందాలన్నా, ఉన్నత విద్యా చదువుకోవాలన్న ఇతర జిల్లాలకు వెళ్లి ఉన్నత చదువులు చదవలేక అధిక మొత్తంలో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు తమ చదువును మధ్యలోనే ఆపివేయడం జరుగుతుంది. అందువల్ల ఓర్వకల్లు మండలంలో స్కిల్ డెవలప్మెంట్,ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల, అలాగే ప్రభుత్వ ఐటిఐ కళాశాల, అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకోవాలన్న విద్యార్థుల వారి కలను నెరవేర్చాలని కోరారు . ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, రాజు ,నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కొంగనపాడులో ఘనంగా 'కిషోర్ వికాసం' సమ్మర్ క్యాంప్





**కల్లూరు :** పిల్లల భవిష్యత్తుకు విద్యాభ్యాసమే పునాది అని, ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని ఉలిందకొండ సెక్టార్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ అన్నారు. కిషోర్ వికాసం ఫేజ్--4 సమ్మర్ క్యాంప్‌లో భాగంగా శుక్రవారం ఉలిందకొండ సెక్టార్ పరిధిలోని కొంగనపాడు గ్రామ అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగేశ్వరమ్మ గారు మాట్లాడుతూ... నిత్య జీవితంలో విద్య పోషించే ముఖ్యమైన పాత్రను విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు చిన్నతనం నుంచే నైతిక విలువలను అలవర్చుకుంటూ భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు అవసరమైన కెరీర్ మార్గదర్శకత్వాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఔట్‌రీచ్ వర్కర్ టీ. రంగమ్మ, వన్ స్టాప్ సెంటర్ కౌన్సిలర్ సునీత, గ్రామ సచివాలయం డాక్టర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్రలేఖన, వ్యాసరచన, క్విజ్ పోటీలు






**కర్నూల్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్, నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణపై సబ్ జూనియర్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో చిత్రలేఖన,వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 4 నుంచి 9 సంవత్సరాలలోపు వారిని సబ్ జూనియర్స్ గా ను,పది నుంచి 14 సంవత్సరాల లోపు వారిని జూనియర్స్ గాను, 15 సంవత్సరాలు పైబడిన వారిని సీనియర్స్ గాను పరిగణిస్తారని ప్రతి విభాగం నుండి ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని ఆసక్తి గలవారు తమ పేర్లను 1 వ తేదీ లోగా నమోదు చేసుకోవలని, రెండవ తేదీ ఉదయం 11:30 గంటలకు చిత్రలేఖన పోటీలు, మూడవ తేదీన ఉదయం 11.30 గంటలకు వ్యాసరచన పోటీలు, నాలుగో తేదీన ఉదయం 11 గంటలకు క్విజ్ పోటీలు ఉంటాయని ఆసక్తి గలవారు తమ పేర్లను వెంకటరమణ కాలనీ మొదటి లైన్ లో ఉన్న నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని వివరాలకు 9396861308 నంబరును సంప్రదించాలని తెలిపారు.

## పెరిగిన ఎరువులు ధర తగ్గించాలని కౌలు రైతులకు



**ఎమ్మిగనూర్ :** ఎమ్మిగనూరు సిపిఐ కార్యాలయం లెనిన్ భవన్ నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముఖ్యుల సమావేశం నిర్వహించబడింది ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది అధికార కూటమి ప్రభుత్వం ముందస్తుగానే ఖరీఫ్ రైతుల సమస్యల పరిష్కారం కొరకు ప్రణాళికలు రూపొందించలేదు రైతులకు కావలసిన నాణ్యమైన అన్ని రకాల పంట లవిత్తనాలు ఎరువులు మందులు 90 శాతం సబ్సిడీకే ఇవ్వాలని కోరుతూ జూన్ 1 మండల కార్యా లయాల దగ్గర చేపట్టే ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది ప్రభుత్వం ఎక్కడ కూడా స్పందించలేదు మార్కెట్లో ఫర్టిలైజర్ షాపుల్లో నాణ్యతలేని విత్తనాలు నాసిరకం విత్తనాలు నాణ్యతలేని ఎరువులు బహిరంగంగా అమ్ముతున్న షాపులపైన యాజమాన్యం పైన వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టలేదు అదే విధంగా ఎరువుల ధరలు కూడా అధికంగా పెరిగాయి కావున ప్రభుత్వం సకాలంలో రైతులకు రైతులకు కౌలు రైతులకు 90% సబ్సిడీకే అన్ని రకాల పంటల విత్తనాలు ఇవ్వాలని అదేవిధంగా పెరిగిన ఎరుల ధరలు తగ్గించాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని బ్యాంకులందు రైతులకు కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని గ్రామ సచివాలయాలలో అన్ని రకాల పంటల విత్తనాలు ఎరువులు కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ రంగన్న రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు మద్దిలేటి నాయుడు ఏఐటియుసి తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్ విజయేంద్ర తాలూకా ఉపాధ్యక్షులు వెంకటేష్ కాజా ఇస్మాయిల్ నరసింహులు నాగరాజు రవి సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్య పల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ నూతన చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన భోగిని నాగేంద్ర



**కర్నూల్ :** కర్నూలు మండలం వెంకాయపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవతా దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ దేవాలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేసి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ముఖ్యంగా స్థానిక వెంకాయపల్లి గ్రామానికి చైర్మన్ పదవి మొదటి సారి రావడం జరిగిందన్నారు. గ్రామ ప్రజల ఐక్యతతో దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. నూతన ఆలయ కమిటీ చైర్మన్ గా భోగిని నాగేంద్ర ని మరియు కమిటీ సభ్యులతో ఆలయ ఈఓ రాధా కృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు . నూతన ఛైర్మన్ భోగిని నాగేంద్ర మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి చైర్మన్ గా ఎన్నుకున్నందుకు కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి కి,ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కర్నూలు మండల టీడీపీ కన్వీనర్ బుర్ర వెంకటేష్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారులు,ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు,గ్రామ పెద్దలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

